RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 96 | పేజీలు : 4 | గురువారం 8 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



అణువుల రహస్యాన్ని ఛేదించిన పరిశోధన.. ఇద్దరు శాస్త్రవేత్తలకు కెమిస్ట్రీ నోబెల్

అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు, నిధులు, అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆయన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా, రాజధాని అమరావతి అభివృద్ధికి గుండెకాయ వంటి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


దాదాపు 189 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ఓఆర్ఆర్, రాజధాని ప్రాంత అభివృద్ధిలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెరిగే రవాణా అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని ఆయన కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే మరికొన్ని కీలక ప్రాజెక్టులను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను అనుసంధానిస్తూ ఒక 'ఐకానిక్' వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారులు, ఇతర వంతెనల నిర్మాణానికి సైతం కేంద్రం తోడ్పాటునందించాలని విన్నవించారు. రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి, పర్యాటక, పారిశ్రామిక కనెక్టివిటీని పెంచేందుకు బీచ్ రోడ్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు కోరారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా తీరప్రాంత నగరాలు, ఓడరేవులు, పర్యాటక కేంద్రాల మధ్య అనుసంధానం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు.

బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను టార్గెట్ చేస్తున్నారు

మోదీ ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర ఆరోపణలు

బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించాయని వ్యాఖ్య

ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం



హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. "బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి" అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



క్యాన్సర్ మందుల ధరలకు కేంద్రం కళ్లెం..

- 70 శాతం వరకు తగ్గే ఛాన్స్
- క్యాన్సర్ మందులపై ట్రేడ్ మార్జిన్ 30 శాతానికి పరిమితం
- కొన్ని మందుల ధరలు 70 శాతం వరకు తగ్గే అవకాశం
- రోగులకు ఏటా రూ.2,500 కోట్ల వరకు ఆదా అంచనా
- బ్రాండెడ్, జనరిక్ మందులకూ వర్తింపు
- రూ.2,700 మందుకు రూ.27 వేల ఎంఆర్‌పీపై ఇటీవల సుప్రీంకోర్టు ఆందోళన

ఎల్‌నినో ఎఫెక్ట్.. చేతికొచ్చిన పంట కళ్లముందే





హైదరాబాద్

- పసిఫిక్ మహాసముద్రంలో పుట్టిన ఎల్‌నినో తెలంగాణ అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి
- ఆకాశం వైపు చూస్తే వాన జాడ లేదు.. ప్రాజెక్టుల్లో చూస్తే నీటిమట్టాలు అడుగంటాయి
- వర్షాలు లేక జల విద్యుత్ ఉత్పత్తి పడిపోవడం, విపరీతమైన ఎండలతో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు మొదలయ్యాయి
- చేతికొచ్చిన పంట కళ్లముందే ఎండిపోతుంటే దానిని బతికించుకునేందుకు రైతన్నలు ఆపసోపాలు పడుతున్నారు.

హైదరాబాద్

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. రుతుపవనాలు ముఖం చాటేయడంతో వానాకాలం సీజన్‌లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సాగు విస్తీర్ణం భారీగా పడిపోగా, ఉన్న కొద్దిపాటి పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా భూగర్భ జలాల ఆధారిత వ్యవసాయం ఎక్కువగా ఉండే ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ఎల్‌నినో పిడుగులా పడింది. వర్షాలు సమృద్ధిగా కురిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వరి సాగు విస్తీర్ణం రికార్డు స్థాయిలో ఉంటుంది. కానీ ఈసారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా పడకపోవడంతో రైతులు సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా తగ్గించుకోవాల్సి వచ్చింది. తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితుల నడుమ ఉమ్మడి జిల్లాలో కేవలం ఎనిమిదిన్నర లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేపట్టారు. సాధారణ రోజుల్లో కాల్వలు, చెరువులు నిండితే సాగు సాఫీగా సాగేది, కానీ వర్షాలు లేకపోవడంతో జిల్లాలోని 25 - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం

గురువారం 8 అక్టోబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

స్టూడెంట్స్ లాంగ్వేజ్ పై... లేటెస్ట్ "గంధం "టెక్నాలజీ..!!

....15 ఏళ్లకే స్టార్టప్ స్థాపించి.. ఇప్పుడు విద్యార్థుల కోసం సాంకేతిక వేదిక

....గోరంట్ల ఎస్ఏపీఎస్ కళాశాలలో పైలట్ టెస్టింగ్ ప్రారంభం

....వెబ్‌సైట్ ప్రారంభించిన.....డీఐఈఓ ఎన్. చెన్నకేశవ ప్రసాద్

.....బ్రోచర్ ఆవిష్కరించిన డా. ఎ. సూర్యనారాయణ

.....ధీరజ్‌ను ఘనంగా సన్మానించిన కళాశాల యాజమాన్యం





ఎస్సీ ఎస్టీలకై .... ఫస్ట్ టైం ప్రజా వేదిక..!!



.....జిల్లా పరిపాలనలో నవ శకం ఎస్సీ, ఎస్టీ సమస్యలకు ప్రత్యేక వేదిక

.....ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసినందుకు అధికారులకు దళిత సంఘాల ప్రతినిధుల కృతజ్ఞతలు

.....ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ కలెక్టర్, అధికారులకు దళిత నేతల హర్షం

.....ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక 'ప్రజావాణి' -- 159 అర్జీల స్వీకరణ





పుట్టపర్తి, అక్టోబర్ 08 సీమ వార్త సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి పరిష్కరించేందుకు జిల్లాలో తొలిసారిగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసినందుకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్యతో పాటు సంబంధిత అధికారులకు దళిత సంఘాల ప్రతినిధులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కరించేందుకు ఈ వేదిక దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. తమ సమస్యలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపడతారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యులు, డీవీఎంసీ, హెచ్ఆర్సీ సభ్యులు తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి మొత్తం 159 అర్జీలు వచ్చాయి. వీటిపై తక్షణమే తగిన చర్యలు తీసుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఎండార్స్‌మెంట్ జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేసి, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించినందుకు జిల్లా యంత్రాంగానికి వారు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,కదిరి ఆర్డీఓ కలావతి,మడకశిర ఆర్డీఓ ప్రసన్నలక్ష్మి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం కోసం " జోష్"..!!

జిల్లాలో ఘనంగా 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' - 'జోష్' బృందాల ప్రారంభం.

....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి,అక్టోబర్,08: సీమ వార్త సాయంత్రం ఈ.

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సౌజన్యంతో అక్టోబర్ 8, 2026న 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా 'జోష్' (ఆరోగ్యం కోసం సంయుక్త బృందం) బృందాల జాతీయ, జిల్లా స్థాయి ప్రారంభోత్సవం మరియు 'టీబీ రహిత పంచాయతీల' సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.గురువారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇంచార్జ్ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సునీల్ కుమార్, డి.టి.ఓ డాక్టర్ అనుపమ జేమ్స్, - మిగతా3లో



ఉషశ్రీ పై ఏంటీ ఈ వ్యాఖ్యలు... స్త్రీ జాతి కీ అవమానం..!!

.....సోషల్ మీడియాలో మహిళా గౌరవాన్ని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు

..... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

టీడీపీ మంత్రి సవిత ముఖ్య అనుచరులు మారుతి ప్రసాద్, రామ్మోహన్‌పై కేసులు నమోదు చేయాలి

.....డీఎస్పీకి ఫిర్యాదు చేసిన ఉషశ్రీ చరణ్....ఆ ఇద్దరిపై పరువు నష్టం దావా.

పెనుకొండ అక్టోబర్ 08 సీమ వార్త సాయంత్రం.



మాజీ మంత్రివర్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉషశ్రీ చరణ్ డీఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేశారు. సోమందేపల్లి మండలం సుద్దకుంటపల్లి గ్రామానికి చెందిన మారుతి ప్రసాద్, రొద్దం మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన రామ్మోహన్ టీడీపీకి చెందిన మంత్రి సవిత ముఖ్య అనుచరులుగా పేర్కొంటూ, తనపై సోషల్ మీడియాలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసులు నమోదు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఉషశ్రీ చరణ్ కోరారు.



రాజకీయ విభేదాలు ఉన్నా మహిళల గౌరవాన్ని కించపరిచేలా, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆమె స్పష్టం చేశారు. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని అసభ్యకరమైన వ్యాఖ్యలు, వ్యక్తిగత ఆరోపణలు చేయడం ద్వారా ఒక మహిళ గౌరవానికి భంగం కలిగించే ప్రయత్నాలను ఉపేక్షించబోమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, మారుతి ప్రసాద్ మరియు రామ్మోహన్‌లపై ఉషశ్రీ చరణ్ కోర్టును ఆశ్రయించి పరువు నష్టం దావా కూడా దాఖలు చేశారు. ఒకవైపు పోలీసుల ద్వారా చట్టపరమైన చర్యలు కోరుతూ, మరోవైపు న్యాయస్థానాన్ని ఆశ్రయించి తన గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే వ్యాఖ్యలపై న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు.

మహిళలపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసే వారిని ఉపేక్షించకుండా, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలించి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ ని ఉషశ్రీ చరణ్ కోరారు. సోషల్ మీడియా స్వేచ్ఛ పేరుతో ఇతరుల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించేలా వ్యవహరించడం సరికాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

గురువారం 8
అక్టోబర్ 2026

రంగయ్య అవగాహన లేకుండా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదు

కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ నాయకులు

ఆధునిక యంత్రాలతో... వ్యవసాయం మరింత సులభతరం.

కళ్యాణదుర్గం ప్రాంతం, రాయలసీమ పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా ప్రజలను మభ్యపెట్టే విధంగా రంగయ్య మాట్లాడటం తగదని మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ల లక్ష్మీదేవి రమేష్, జూనియర్ నాయకుడు మోదేపల్లి మల్లికార్జున, మాజీ జెడ్పిటిసి కరణం రామ్మోహన్ చౌదరి, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వైపి రమేష్, మండల కన్వీనర్లు గోళ్ళ వెంకటేశులు, ధనుంజయ, టి ఆర్ తిప్పేస్వామి, శ్రీరాములు తదితరులు పేర్కొన్నారు. అనంతపురం ఎస్ ఆర్ గ్రాండ్ సమావేశ భవనములు మీడియాతో మాట్లాడుతూ రాయలసీమకు నిజంగా ద్రోహం చేసింది ఎవరో ప్రజకు తెలుసన్నారు.గత ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి ఉంటే రైతులు, ప్రజలు కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. రాయలసీమ ప్రాంతంలోని పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదని, పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.



విమర్శలు చేస్తున్నరంగయ్యకు మతిభ్రమించినట్లు ఉందని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ పరికరాలకు కనీసం సబ్సిడీ కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం రాయలసీమను మరింశీత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రకాశం, మార్కాపురం జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతాన్ని అనుసంధానం చేస్తూ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేసి రూ.లక్ష కోట్లు కేటాయించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. దీని ద్వారా ఉద్యాన పంటలకు మరింత ఆర్థిక విలువ కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తిరుపతిలో శాశ్వత ఐఐటీ క్యాంపస్ ఉందనే విషయం కూడా తెలియకుండా రంగయ్య మాట్లాడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినప్పటికీ కనీస సౌకర్యాలు, అనుబంధ ఆసుపత్రుల ఏర్పాటుపై తగిన శ్రద్ధ చూపలేదని ఆరోపించారు. దీనివల్ల వైద్య విద్యను నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలే బహిరంగంగా చెబుతున్నారని, ప్రభుత్వం చేపడుతున్న పనుల గురించి నాయకులు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. అయినా తలారి రంగయ్యకు ఎప్పుడైనా ఎక్కడైనా సిద్ధమన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుపై విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకుని

ఆధునిక యంత్రాలతో... వ్యవసాయం మరింత సులభతరం.

చిలమత్తూరులో కష్టం హైరింగ్ సెంటర్.

పాల్గొన్న జనసేన మండల అధ్యక్షులు ప్రవీణ్.

చిలమత్తూరు అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం.

చిలమత్తూరు మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు మహిళా సంఘాల ఆధ్వర్యంలో సిహెచ్సి సెంటర్ ఓపినింగ్..ఈ కార్యక్రమంలో మహిళ రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు అదేవిధంగా టీడీపి కన్వీనర్ శ్రీనివాసులు జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్.మాట్లాడుతూ కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా రైతులకు వ్యవసాయానికి కావాల్సిన ఆధునిక యంత్రాలు ట్రాక్టర్లు, రోటవేటర్లు, యంత్రాలు, డ్రోన్ స్ప్రేయర్లు వంటి ఎక్కువగా ఖరీదైన పరికరాలను కొనలేని పరిస్థితిలో రైతులు ఉంటారు కాబట్టి అలాంటి యంత్రాలను మన రైతు మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వమే అందించి, ఒక సెంటర్ గా ఏర్పాటు చేసి తక్కువ అద్దెకు రైతులకు ఇచ్చే విదంగా ఈ కస్టమ్ హైరింగ్ సెంటర్ను ఏర్పాటు చేసి లక్షల రూపాయల యంత్రాలను కొనకుండా గంటల లెక్కన తక్కువ అద్దెకు



రైతులుతెచ్చుకోవచ్చు.ఈ సెంటర్లను నడిపే బాధ్యత మన రైతు మహిళా సంఘాలకే ఇవ్వడం వల్ల మహిళలకు నెల నెలా ఆదాయం వస్తుంది, వారు ఆర్థికంగా బలపడతారు.

కూలీల కొరత ఉన్న ఈ రోజుల్లో యంత్రాలతో పని త్వరగా పూర్తవుతుంది నాయకులు తెలియజేశారు.కూటమి ప్రభుత్వ ఆలోచన మన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ – రైతు



బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్ముతారు. అందుకే రైతులకు యంత్ర పరికరాలు, మహిళలకు ఉపాధి రెండూ కలిసేలా ఈ గొప్ప పథకాన్ని తీసుకొచ్చారు.ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, మన గ్రామంలో కూడా త్వరలోనే ఈ సెంటర్ ఏర్పాటు చేసుకునేలా కృషి చేద్దామని కూటమి నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై... అక్రమ కేసులు ఎత్తేయండి.

ఉద్యోగులకు మద్దతుగా కరపత్రాలు పంపిణీ చేసిన... ఐ టి యు మండల కన్వీనర్ కమాల్ బాషా.



గోరంట్ల అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం.స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ఖండించి అక్రమ కేసులు సస్పెండ్ ఎత్తివేయాలని గోరంట్ల మండల కేంద్రం లో గ్రామ సచివాలయంలో ఉద్యోగులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కమల్ భాష రమేష్ మాట్లాడుతూ ఉద్యోగులు కోరుకుంటున్నాన కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు కాదు ప్రతి రెగ్యులర్ ఉద్యోగులకు అమలు కావాల్సినవి కానీ సచివాలయ ఉద్యోగులకు మాత్రం అమలు కావడం లేదు ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీం నేషనల్ ఇంక్రిమెంట్లు ప్రభుత్వం వల్ల లేటెనా ప్రొబి షన్ 9 నెలల కాలంలో అరియర్స్ తదితర డిమాండ్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది జీవో 5 పేరిట రేషన లెజేషన్ ప్రక్రియ ప్రారంభించి సచివాలయంలో ఉద్యోగుల సంఖ్యను కుదించి ఉన్న వారిపై పనిపారని మోపింది కూటమి ప్రభుత్వం దీనితోపాటు కొన్ని విభాగాల ఉద్యోగులకు అదనపు సచివాలయంలో పనులు కేటాయించారు ఈ జీవను రద్దు చేయాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు ఇది న్యాయమైనది జీవో 11 పేరిట అనేక రకాల సర్వేలతో సచివాల ఉద్యోగులు వేధిస్తున్నారు. హెల్త్ సెక్రెటరీలచే సచివాలయాల పని దీనికి తోడు వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి అనేక సర్వేలు యాప్ భారం మోపాపారు సచివాలయంలో పనిచేస్తున్న నాలుగు లక్షల మంది వాలంటరీ తొలగించారు వారు చేసే పనుల అన్నిటిని సచివాల ఉద్యోగులు చేయాలన్న ఒత్తిడి గత రెండు సంవత్సరాలలో పెరిగింది వెంటనే సచివాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేయడం జరిగింది.

23వ రోజుకు వీఆర్ఏలు చేరిన నిరసన కార్యక్రమాలు




మడకశిర అక్టోబర్ 8 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ వ్యాప్తంగా వీఆర్ఏలు చేపట్టిన నిరసన కార్యక్రమాలు గురువారానికి 23వ రోజుకు చేరుకున్నాయి. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణములో వీఆర్ఏలు సమ్మెబాట పట్టడం జరిగింది. ఈ విషయమై తమ సమస్యలు పరిష్కరించాలని బీసీ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వినతిపత్రం సమర్పించామని ఇప్పటికైనా చర్యలు తీసుకొని తమ న్యాయమైన సమస్యలను తీర్చాలని వీఆర్ఏలు నాగరాజు, బాలకృష్ణ, నాతో తదితరులు తెలిపారు.

దొంగలించిన ఉంగరాన్ని రికవరీ చేసిన చెన్నే కొత్తపల్లి పోలీసులు..


చెన్నె కొత్తపల్లి అక్టోబర్ 8 సీమ వార్త సాయంకాలం.

చెన్నె కొత్తపల్లి మండలంలో చెప్పులు వ్యాపారి రామకృష్ణ రాజు. నిమిత్తం కోసము. గేటు బస్టాండ్ ఆవరణంలో. నిలబడుకున్న రామకృష్ణ రాజు. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆయన ఉంగరాన్ని మా అమ్మకి చేపివ్వాలని. మాయ మాటలు చెప్పి. ఉంగరాన్ని ఇప్పించుకొని. గత నాలుగు నెలలు కిందట. పారిపోయాడు. 26బి06బి26. రోజున పోయింది. అదే రోజే రామకృష్ణ రాజు. చెన్నె కొత్తపల్లిలో స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఆ ఉంగరం 3.5గ్రాములుంది.సత్య సాయి జిల్లా కదిరి టౌన్ పోలీసులు. గత మూడు రోజుల నుంచి. వెహికల్ చెక్ అప్ చేస్తుండగా. ఆ రాజు అనే వ్యక్తిని కదిరి పోలీసులు అరెస్ట్ చేయగా. కొత్తపల్లి పోలీసులు. వారిని విచారించగా. చెన్నె కొత్తపల్లి చెందిన రామకృష్ణారాజును చెన్నె కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ చెన్నె కొత్తపల్లి. పోలీస్ స్టేషన్ లోకి. రామకృష్ణ రాజుని పిలిపించుకొని. పోయిన బంగారం. ఉంగరాన్ని ఆయనకు అందజేశారు. .ఈ కార్యక్రమంలో ఏఎస్ఐహెడ్ కానిస్టేబుల్ మోహన్ అన్నారు. ఫోటో రైట్ అప్ 01బిరికవరీ చేసిన బంగారం ఉంగరాన్ని రామకృష్ణారాజుకు అందజేస్తున్న దృశ్యం



స్టూడెంట్స్ లాంగ్వేజ్ పై... లేటెస్ట్ “గంధం “టెక్నాలజీ..!!







గోరంట్ల, అక్టోబర్ 8, సీమ వార్త సాయంత్రం.

విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా, చురుకుగా మరియు సాంకేతికత ఆధారంగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువ ఆవిష్కర్త గంధం ధీరజ్ రూపొందించిన ‘క్విజ్‌క్వెస్ట్’ ప్రశ్నోత్తర అభ్యాస వేదికకు ఎస్ఏపీఎస్ ప్రభుత్వ సహాయ జూనియర్ కళాశాల, గోరంట్లలో పైలట్ కార్యక్రమంగా శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ ఎన్. చెన్నకేశవ ప్రసాద్ క్విజ్‌క్వెస్ట్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అలాగే ఎస్ఏపీఎస్ ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ గారు క్విజ్‌క్వెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంధం ధీరజ్ క్విజ్‌క్వెస్ట్ పనితీరును వివరించి, విద్యార్థులతో ప్రత్యక్ష ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఒకేసారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, వెంటనే ఫలితాలను తెలుసుకోవడం, తమ ప్రతిభను అంచనా వేసుకోవడం, అధ్యాపకులు విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం వంటి సదుపాయాలను ప్రదర్శించారు.

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. చెన్నకేశవ ప్రసాద్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే విద్యార్థులకు ఉపయోగపడే వినూత్న సాంకేతిక వేదికను రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యారంగంలో సాంకేతికతను సృజనాత్మకంగా వినియోగించాలన్న ధీరజ్ ఆలోచనను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విద్యార్థులకు ఉపయోగపడే పరిష్కారాలను రూపొందిస్తూ ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఎస్ఏపీఎస్ వ్యవస్థాపకులు కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తి, చురుకుదనం మరియు పోటీతత్వాన్ని పెంపొందించడంలో క్విజ్‌క్వెస్ట్ వంటి వినూత్న ప్రయత్నాలు ఉపయోగపడతాయని తెలిపారు. యువత సాంకేతికతను సమాజానికి, విద్యారంగానికి ఉపయోగపడే విధంగా వినియోగించడం అభినందనీయమని పేర్కొంటూ ధీరజ్‌ను అభినందించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ మాట్లాడుతూ, క్విజ్‌క్వెస్ట్ పైలట్ పరీక్షకు తమ కళాశాల వేదిక కావడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకుల నుంచి లభించే సూచనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ వేదికను మరింత మెరుగుపరచుకోవచ్చని అన్నారు. విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా మార్చే ఇటువంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్విజ్‌క్వెస్ట్ ద్వారా ప్రత్యక్ష ప్రశ్నోత్తర పోటీ నిర్వహించి, విద్యార్థుల స్పందనను పరిశీలించారు. పైలట్ కార్యక్రమం ద్వారా వాస్తవ తరగతి గది వాతావరణంలో క్విజ్‌క్వెస్ట్ పనితీరు, విద్యార్థుల భాగస్వామ్యం, అధ్యాపకుల అనుభవం తదితర అంశాలను పరిశీలించి, వారి సూచనల ఆధారంగా అవసరమైన మార్పులు, మెరుగుదలలు చేయనున్నట్లు గంధం ధీరజ్ తెలిపారు.తన ప్రయత్నానికి సహకరిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. చెన్నకేశవ ప్రసాద్ కి, ఎస్ఏపీఎస్ వ్యవస్థాపకులు కె. లక్ష్మీనారాయణ కి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ కి, అధ్యాపకులు మరియు విద్యార్థులకు ధీరజ్ కృతజ్ఞతలు తెలిపారు.కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు గంధం ధీరజ్‌ను అభినందిస్తూ, క్విజ్‌క్వెస్ట్ మరిన్ని విద్యాసంస్థలకు విస్తరించి విద్యార్థులకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

ప్రజా ఆరోగ్యం కోసం “ జోష్”..!!



ఎమ్.ఓ.డి.టి.సి డాక్టర్ జె. ప్రణయ్ మరియు టీబీ విభాగ సిబ్బంది హాజరయ్యారు.జిల్లా స్థాయిలో ‘టీబీ ముక్త్ భారత్’ కమిటీని ఖరారు చేస్తూ, క్లాస్-× బ్లాక్ నోడల్ అధికారుల నేతృత్వంలో 10 మంది సభ్యులతో కూడిన ‘ జోష్ ‘ బృందాలను రంగంలోకి దించారు.మై భారత్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ , వైద్య కళాశాలలు మరియు టీబీ విజేతల భాగస్వామ్యాన్ని సమన్వయం చేసేలా డి టి ఓ జిల్లా యువజన అధికారి మరియు స్థానిక ఎన్సిసి కమాండింగ్ అధికారులకు అధికారిక ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పంచాయతీ అధ్యక్షులు, మేయర్లు మరియు అవార్డు పొందిన పంచాయతీల సర్పంచులు/ప్రధాన్లను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించడం జరిగింది.క్లాస్-× నోడల్ అధికారులు, జోష్ బృంద సభ్యులందరూ 100% జోష్ మొబైల్ అప్లికేషన్‌లో నమోదు పూర్తి చేసుకునేలా, అలాగే అవగాహన/శిక్షణ సెషన్లను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు.జోష్ బృంద సభ్యులకు క్షేత్రస్థాయి విధుల్లో ఉపయోగపడే ఫీల్డ్ కిట్లు, గుర్తింపు కార్డులు మరియు సమాచార, విద్యా, ప్రచార సామగ్రిని అందజేశారు.ప్రధాన వేదిక వద్ద హై-స్పీడ్ ఇంటర్నెట్, ఆడియో-విజువల్ సిస్టమ్స్ మరియు హైబ్రిడ్ స్ట్రీమింగ్ సదుపాయాలను చీ×జ ద్వారా పక్కాగా ఏర్పాటు చేశారు.జిల్లాను త్వరలోనే టీబీ రహిత జిల్లాగా మార్చడానికి అధికారులు, వాలంటీర్లు మరియు ప్రజలు పునరంకితం కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు పిలుపునిచ్చారు.

వన్యప్రాణులు... మన దేశ సంపద కాపాడుకుందాం.

.బెస్ట్ యూనివర్సిటీలో... వన్యప్రాణి వారోత్సవాలు.

అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరట్ల అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం.

అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులు మన దేశ సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అటవీశాఖ అధికారులు యూనివర్సిటీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం గోరంట్ల మండలం బెస్ట్ ఇన్నోవాషన్ యూనివర్సిటీ నందు వన్యప్రాణుల ఆవశ్యకత ను ఎఫ్ఆర్ఓ యామిని సరస్వతి వివరించారు. 1952 వ సంవత్సరం లో భారతదేశము నందు ఇండియన్ వైల్డ్ లైఫ్ బోర్డ్ ఏర్పాటు చేసి వన్యప్రాణి సంరక్షణ కొరకు భారత ప్రభుత్వం అండగా నిలచింది. తదుపరి 1957 వ సంవత్సరంలో భారత జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ గారి





జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నుండి 8 వ తేది వరకు వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించి ప్రజలలో,విద్యార్థులలో వన్యప్రాణుల యొక్క ఆవశ్యకతను తెలియజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ క్రమంలోనే వివిధ చట్టాలను రూపొందించి అమలు చేస్తూ వన్య రక్షణకు భారత ప్రభుత్వం అండగా నిలచింది. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్, 1972 చట్టం ద్వారా వన్యప్రాణుల వేటను అరికడుతూ, వాటి సంరక్షణ బాధ్యతలు కూడా చేపట్టింది. ఈ చట్టం ద్వారా భారతదేశంలో అభయారణ్యాలు, నేషనల్ పార్కులు, జంతు ప్రదర్శన శాలలు, వన్యప్రాణి ఆవాసాలు, టైగర్ రిజర్వులు అభివృద్ధి చేస్తోంది. వన్యప్రాణుల ఆవాసాలను అనుసంధానిస్తూ వాటి జనాభాను పెంచడమే ప్రస్తుత వన్యప్రాణి సప్తః యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ చంద్ర నాయక్, ఎఫ్ బి ఓ లు రామక్రిష్ణ, గిరీష్ మరియు యూనివర్సిటీ మేనేజ్మెంట్ పాల్గొన్నారు,

పురం లో.... మన ఊరు మన జెండా.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న... నంద్యాల జిల్లా ఇన్చార్జి పిడి పార్థసారథి.

హిందూపురం అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపు మేరకు మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల పాటు ప్రభుత్వ అధినేతగా పాలనను ప్రజామోదంతో పూర్తి చేసుకొని భారత మాత సేవలో ముందుకు వెళుతున్న శుభ సందర్భంగా హిందూపురం పట్టణం లక్ష్మీపురం గాయత్రీ దేవస్థానం దగ్గర నూతన జెండా దిమ్మె ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ సీనియర్ బిజెపి నాయకులు బండి కిష్టప్ప ఆవిష్కరించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి నంద్యాల జిల్లా ఇంచార్జి పి



డి పార్థసారథి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఓటమి ఎరుగని నేతగా ప్రజాసీర్వదంతో సేవచేస్తున్న మోదీ గారిని ప్రజాస్వామ్య యుతంగా ఎదుర్కోలేక చవకబారు ఎత్తుగడలతో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ దాని తోక పార్టీలకు ప్రజలు ప్రతి ఎన్నికలలో బుద్ధిచెబుతున్న వారి వ్యవహార శైలి మారలేదని ఇప్పటికైన వారి పద్ధతి మార్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఒఖ బాబు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తిరుమలేశ్ జిల్లా కార్యదర్శి రమ్యయువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్ మహిళా మోర్చా జోన్ ఇంచార్జి భారతి ఌ మోర్చా జిల్లా అధ్యక్షులు అర్జున్ నాయక్ సీనియర్ నాయకులు నాగేష్ బాబు ఎ శంకర్ వెంకటరామిరెడ్డి గోవింద రాజులు ఫణి మోహన్ సాడ్లపల్లి కిష్టప్ప పాతలింగ అనిత సుబ్రహ్మణ్యం పవనకుమార్ మంజునాథ్ తేజ నాగరాజు నవీన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల్లో ఘనంగా... ప్రీ-దసరా వేడుకలు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరక్పాండెంట్ శ్రీనివాసులు.

పెనుకొండ: అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం.

ప్రగతి మరియు గ్లోబల్ జెన్ పాఠశాలల ఆధ్వర్యంలో ప్రీ-దసరా వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, దసరా పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, పాటలు మరియు ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

దసరా పండుగ ప్రాముఖ్యత, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని విద్యార్థులకు వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల



ప్రధాన ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యు. శ్రీనివాసులు, హెడ్‌మిస్ట్రెస్ మంజువాణి, ప్రిన్సిపాల్ సీనుబాబు, డైరెక్టర్లు శ్రీధర్, సాయి సృజన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల ప్రాంగణం దసరా పండుగ వాతావరణాన్ని తలపించేలా



అలంకరించడంతో వేడుకలు మరింత ఆకర్షణీయంగా నిలిచాయి. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందించేలా ఈ వేడుకలను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.


పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎస్సీలకు 5 కౌన్సిలర్ వార్డులు కేటాయించాలి

20 నుండి 28 వార్డులకు పెంపు - జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్

కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధ్రి

పుట్టపర్తి, అక్టోబర్ 07 (సీమవార్త బ్యూరో) : సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో గతంలో 20 వార్డులు ఉండేవి. ప్రస్తుతం ప్రభుత్వం వాటిని 28 వార్డులుగా పెంచింది. పెరిగిన వార్డులకు అనుగుణంగా ఎస్సీ జనాభా దామాషా ప్రకారం 5 కౌన్సిలర్ వార్డులు కేటాయించాలని జిల్లా దండోరా, ఎంఆర్పీఎస్ అధ్యక్షులు సి.గంగాధ్రి డిమాండ్ చేశారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 28 వార్డులకు గాను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం ప్రస్తుతం కేవలం రెండు వార్డుల్లో మాత్రమే రిజర్వేషన్ ఉంది. వాటికి అదనంగా మరో మూడు వార్డులు పెంచి మొత్తం 5 వార్డులు ఎస్సీలకు కేటాయించాలని కోరారు.ఈ మేరకు జిల్లా ఎంఆర్పీఎస్ నాయకుల కమిటీ ప్రత్యేకంగా సమావేశమై తీర్మానం చేసింది. ఎంఆర్పీఎస్ నాయకుల విన్నపాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఎస్సీల జనాభా లెక్కల ప్రకారం వార్డుల సంఖ్యను 5కి పెంచాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో



ఎంఆర్పీఎస్ నాయకులు ఆంజనేయులు, ఎం.నాగన్న, పాల్గొన్నారు.
నరసింహులు, సాయిప్రసాద్, ఓబులేసు తదితరులు

రైతుల భూ భద్రత కోసమే... రీ సర్వే పాస్ బుక్కులు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమం.

పాలసముద్రంలో రైతులకు పాస్ బుక్కులు పంపిణీ.

పాల్గొన్న మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, తాసిల్దార్ మధు నాయక్, ఎంపీడీవో కమల భాయ్.





గోరంట్ల అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం. మండలంలోని పాలసముద్రం రెవెన్యూ పొలం లో ఇటీవల నిర్వహించిన రీ సర్వే పూర్తి ఐన రైతుల పాస్ బుక్కులను అధికారులతో పాటు కూటమినేతల చేతుల మీదుగా రైతులకు అందజేశారు. పాలసముద్రం రెవిన్యూ పరిధిలో 570 ల రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు కాగా గురువారం గోరంట్ల మండల తహసీల్దార్ మధు నాయక్, ఎంపీడీఓ కమలాభాయ్ ,మరియు గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ బాలక్రిష్ణ చౌదరి , ఆధ్వర్యంలో గురువారం రైతులకు పట్టాదారు పాసుబుక్ లు పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ బాల కృష్ణ చౌదరి మాట్లాడుతూ రైతుల భూ భద్రత కోసమే ప్రభుత్వం రీ సర్వే చేపట్టి నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, 5 మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్, పాలసముద్రం,గొనివారిపల్లి,సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చేరువు చంద్ర, రవిమోహన్, బీజేపీ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, స్థానిక పార్టీ నాయకులు మనోహర, అంజి, మూర్తి,రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్లో పేదలకు....అన్నం వడ్డించిన తెలుగు తమ్ముళ్లు.

పాల్గొన్న....కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్.



గోరంట్ల అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మంత్రి సవితమ్మ సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో గురువారం పేదలకు అన్నం వడ్డించారు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్లో భోజనం చేసిన నిరుపేదలు ఆత్మసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆకలి టైం కు రుచికరమైన భోజనాన్ని ఐదు రూపాయలకే సమకూర్చడం అభినందనీయమని మంత్రి సవితమ్మకు రుణపడి ఉంటామని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్ చౌదరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, మల్లాపల్లి వెంకటరెడ్డి, హరీష్ రెడ్డి, వాల్మీకి సోము తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల భాష లిపిని... ప్రాథమిక హక్కుగా ప్రకటించాలి.

ఏకలవ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరకొండ ఉమాశంకర్.

గోరంట్ల అక్టోబర్ 8 సీమ వార్త సాయంత్రం.ఎరుకల భాష లిపి ని ప్రాథమిక హక్కుగా ప్రభుత్వం గుర్తించి ప్రకటించాలని ఎరుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరకొండ ఉమాశంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం పుట్టపర్తిలో సెడ్యూల్ కులముల సెడ్యూయుల తెగల ప్రజా సమస్యల వేదికలో పాల్గొన్న ఎరుకల సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ ఉమా శంకర్ జిల్లా అధ్యక్షుడు పి వెంకటాచలపతి మండల ఉపాధ్యక్షుడు రమణప్ప,రాష్ట్ర నాయకులు సోమగట్ట వెంకటరాముడు పాల్గొని ఏకలవ్య మహారాజ్ విగ్రహ నిర్మాణము కొరకు ప్రతి మండల స్థాయిలో అనుమతి ఇవ్వాలి గిరి జనుల శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలి ఆర్టికల్ 29 మరియు 350 ప్రకారం ఎరుకల భాష లిపి ప్రాథమిక హక్కుగా గుర్తించి లిపి నీ అధికారికంగా ప్రకటించాలి ఏకలవ్య జయంతి నీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి ప్రభుత్వ కార్యాలయాలలో ఏకలవ్య జయంతి నీ జరుపుకోవాలని సంఘం నాయకులు కోరడం జరిగింది.గిరిజన సమస్యలపై అనేక విషయాలు జాయంటు కలెక్టర్ అయిన భరద్వాజ్ కి అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881